8 పేజీలు అణా: ప్రారంభం 1930 R. No. M. 3152.

# జమీన్ రైతు

"Zamin Ryot" Nellore.
*(A National Kisan Weekly)*

సంపాదకుడు:
నెల్లూరు వెంకట్రామానాయుడు.

సంపుటం 18 | శుక్రవారము : నెల్లూరు : 23—1—42 | సంచిక 4

## కంట్రోలు చేయకూడదు

**19-1-42 తేదిన అల్లూరులో శ్రీ రా॥ సా॥ పొణకా గోవిందురెడ్డిగారి అధ్యక్షతక్రింద జరిగిన ఫిర్కా రైతుసభలో ధాన్యం ధరలు కంట్రోలు చేయరాదని తీర్మానించారు**

మా విలేఖరి

అల్లూరంటే సుప్రసిద్ధగ్రామం. గవర్నమెంటుకు ఆరవైవేలు రేటా కిస్తురూ పేటా చెల్లించి అప్పులుమాత్రం తీరకుండా రైతులు క్రుంగిపోవుటలో పేర్గాంచిన గ్రామము. అంతపెద్ద వెంకటరాయ శాస్త్రులవారిచేత కృతినందుకున్న దివంగత పొణకా వీరారెడ్డిగారు ఈగ్రామస్తుడే. మదరాసు పాత శాసనసభా సభ్యత్వంలో జిల్లా కు ప్రధమ పీఠాన్నలంకరించిన స్వర్గీయ కాటంరెడ్డి ఆదినారాయణరెడ్డిగారిది యీ గ్రామమే. ఢిల్లీ శాసనసభలో సభ్యుడు గాఉండి ప్రజాపక్షంలో మన్ననలంది, తర్వాత జిల్లాబోర్డుఅధ్యక్ష పీఠపు పదవికూడచూచి కులంలో జన్మించినవిసా గుణంలో ఇరుపార్టీలచే వ్యక్తిగా "మంచివాడు" అనిపించుకున్న పొణకా గోవిందురెడ్డి ఈగ్రామస్థుడే. మరోక పీరియడ్‌లో భారతశాసనసభా సభ్యుడుగా వుండి ప్రజాపక్షంతో చేతులుగలిపి, వకీలువృత్తిలో చదివిలేక, "కృషితో నాస్తిదుర్భిక్షం" అని వ్యవసాయ రంగంలో పూర్తిగా నిమగ్నుడు అయిపోయిన కాకుటూరు వెంకట్రామణారెడ్డి బి. ఎ. బి. యల్. గారిది ఈ యూరే. రామదాసునాటకంలో ఆంధ్రదేశానికి కబీరు పాత్రధారణలో అసమాన ప్రజ్ఞాధురీణుడు అని పొగడ్తగని కీర్తిశేషులైన పర్వతరెడ్డి రామచంద్రారెడ్డి గారిని కన్నది ఈప్రోలే.

అట్టి అల్లూరులో అవ్యవధి ముహూర్తంగాకే 19-1-42 ది సా॥ 3 గం॥కు ఫిర్కా రైతుల సభ శ్రీ రా॥ సా॥ పొణకా గోవిందురెడ్డిగారి అధ్యక్షతక్రింద సమావేశమైంది. రెండుమూడు వందల మంది రైతులున్నూ, వ్యవసాయకూలీలున్నూ హాజరైనారు. రైతుకు అవసరమైన సర్వపదార్ధాల ధరలు మితిమీరి పెరిగినవి. రైతుపండించిన పంటలకు విలువలేదు. కావున ప్రభుత్వమువారు ధాన్యంధరలు కంట్రోలుచేయరాదని అధ్యక్షుడు నిదర్శనపూర్వంగా చెప్పినారు. సభలో ప్రవేశపెట్టిన తీర్మానంపై అల్లంపాటిరమణారెడ్డి, భీమవరపు శేషయ్య, బత్తిన రామకృష్ణారెడ్డి, కాకుటూరు వెంకట రమణారెడ్డిగారలు మాట్లాడిరి. భీమవరపు శేషయ్య నాయుడుగారి తీర్మానాభిప్రాయం "ధాన్యం ధరలు కంట్రోలు చేసేట్టయితే పత్రికాముఖ

ప్రాయం తెల్పగారు. ఆ తీర్మానంలో ధాన్యం ధరలు కంట్రోలుచేయవద్దనీ, అథవా చేసేట్టయితే రైతులు కొనుక్కునే అన్నిపదార్ధాల ధరలు గూడా కంట్రోలుచేయమనీ, ఇతర పదార్ధాలు కంట్రోలు చేయమంటారా, ధాన్యంధరలు గూడా కంట్రోలుచేయవద్దనీ వాని అభిప్రాయం. పారబాటు పడ్డందున ఇరువురు గిరిదాటి పోయినారే గాని మరేంలేదు.

ఇరుపక్షాలకు నేను చెప్పదలుచుకొన్న మాట ఒకటి. పూర్వంమాదిరి ముఠామాయకొని కూర్చుంటే లాభంలేదు. దేశంలో రైతులు, కూలీలు మున్నగువారంతా వర్గచైతన్యం బొందారు. అ

ధరలుగూడా కంట్రోలుచేయవలెను" అన్నది. ఈ యభిప్రాయంమీద రామకృష్ణారెడ్డిగారు మున్నగువారు పారబాటు బడ్డారేగాని తీర్మానాభి

వర్గాలను నశింపచేయలేము. సమరసంలో కలిసి మెలిసివుండాలె. అందులో రైతులు, వ్యవసాయకూలీలు విడదీయరానివారు. ఇవిరెండు వేరుపడరాదు. ఈసమస్యను సామరస్యంగా పరిష్కరించుకొని మమేకంగా పల్లెల్లో మెలగాలెగాని అశాంతికి తావుండరాదు. ఇరుపక్షాలవారు మహ్నాద్భావంతో సంప్రతించుకోవడం కావాలెగాని పరుషవాక్కులు పలుకరాదు. స్వేచ్ఛ, స్వాతంత్ర్యం ఇవి ప్రకృతిసిద్ధాలు. వ్యక్తుల ప్రేరణ గాదు గాని వ్యక్తులమధ్యలో ఈర్ష్యామాయలుకూడదు.

ధరలు కంట్రోలును చేయరాదని ప్రభుత్వముకు చెప్పుటకు ఈక్రింది 5 గురిని రాయబార వర్గంగా ఎన్నుకొనిరి. (1) పొణకా గోవిందరెడ్డిగారు (2) యరబోలు రామచంద్రారెడ్డిగారు, (3) రేబాల పేరారెడ్డిగారు (4) అల్లంపాటి రమణారెడ్డిగారు (5) కోటూరు సింగారెడ్డిగారు.

ఈక్రింది తీర్మానం ఏకగ్రీవంగా సభలో ఆమోదింపబడ్డది.



శోభనాచలవారి భక్త ప్రహ్లాదలో లీలావతి పాత్రధారిణి రాజేశ్వరి.

**రైతుసభ్యులను చేర్చుటకు**

ఆఖరు గడువు **28-2-42**

త్వరపడండి! సభ్యులుగా చేరండి!

"తీర్మానము"

1930 సం॥రంనుండి ఆర్థికపరిస్థితులువడిపోయి రైతాంగముక్రుంగి అప్పకష్టములపాల్బడి ఆస్తిపాస్తులను పోగొట్టుకొని యుద్ధపరిస్థితులలో రయితాంగమున కుదుటరించు ప్రతి వస్తువునకున్నూ నాలుగురేట్లు ధరలు పెరిగినవి ఆటువంటి వస్తువులకు ధరలు తగ్గించక రైతుపరంబడి ఆయన ధాన్యమునకు మాత్రము ఏకొంత ధర పెరిగి పూర్వపు కష్టములను ఇటకను సర్దుబాటు చేసుకొనక 1929 సం॥ పూర్వంవున్న ధరలు యిప్పటికి రాకయుండగా నేడు సర్కారువారు పట్టణవాసు కూలీలయొక్కయు అందోళనకు లోబడి ధాన్యముకు ధరలు కంట్రోలుచేస్తామని హెచ్చరించుట వల్లనున్నూ, రైతువాగినుపట్లయి దక్కగా నయి వ్యాక పోవుటచేతనున్నూ, వ్యాపారస్తులు ధాన్యము కొనుగోలుచేయుటకు సాహసించక జాప్యం చేయుచు కేవలము హీనక్రయములకు అడుగుచున్నందున రైతాంగము పరిపరివిధములలో ఇంతకు మున్ను వ్యవసాయఖర్చులకు పూర్తిగా అప్పులు తీసుకొని వున్నందున రాబోవు సర్కారు శిస్తులను చెల్లించుటకు అశక్తులై యున్నారు. రు 1-కి 0-2-0 లెక్కను మాగాణిశిస్తు తగ్గించుట అవసరమని నర్తించుచున్న సర్కారువారు పదవి కంట్రోలు భయమును తొలగించినన్ను, రైతువారికి నష్టములు కలిగిగాకలుగజేసినన్ను, పరిపాలనా పద్ధతులను ప్రస్తుతముగా వుండే రైతులకు చేయూత నివ్వవలసినదిగా తీర్మానించు చున్నారు.

తీర్మానానంతరం అధ్యక్షుల రంగుకలుపులలో నున్నూ, అనుపల్లి రెడ్డిగారి వందనసమర్పణలోను సభ పరిసమాప్తమైంది.

---

ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్ (హెడ్ ఆఫీసు, మచిలీపట్నం.)

బ్రాంచి — నెల్లూరు.

నెల్లూరులో శ్రీ ఆమంచర్ల కృష్ణరావుపంతులవారి యింట్లో 17—12—41 తేదిన బ్రాంచి స్థాపించబడినది.

కరెంటు, ఫిక్సడ్, సేవింగ్సు కాల్ డిపాజిట్లు మొదలగునవి తీసుకొనబడును. అన్నివిధములైన బ్యాంకింగ్ వ్యాపారము చేయబడును.

వివరములకు: యస్. యస్. మాధవరావు బి. ఎ.
ఏజంటు

# యుద్ధం

## రష్యారంగం:

మాస్కోకు 65 మైళ్లు పడమరగావున్న మొజాయిస్కులో 19 తేది జనవరినాడు రష్యన్లు తిరుగా ప్రవేశించారు. లెనిన్‌గ్రాడ్ రంగంలో చెప్పదగిన ప్రతిఘటనలేదు. క్రిమియారంగంలో సెబాస్టపోల్ నుంచి రష్యన్లు చేస్తూన్న ఒత్తిడి జయప్రదంగా సాగుతూన్నది. కాని ఈవిషయంగా జర్మన్ అధికారులు చెప్పడంలో ఈ ప్రాంతంలోని రష్యన్ల ఒత్తిడిని తాము దృఢంగా అరికట్టగల్గుతున్నామని ప్రచారంచేశారు. ప్రసిద్ధ పారిశ్రామిక నగరమైన ఖార్కొవ్ కోసరం యుద్ధం తీవ్రంగా సాగుతూంది. ఈపట్టణానికి ఉత్తరంగా 130 మైళ్లదూరంలో సోవియట్ సేనలు యుద్ధంచేస్తున్నవి. దక్షిణప్రాంతంనుంచి కూడా ఈప్రదేశాని కోసరం యుద్ధం జరుగుతూంది.

స్మోలెన్స్కనగరాన్నే హిట్లర్ తనశీతాకాల విడిదిగా ఉంచుకోవలెనని ప్రయత్నం చేశాడు. రష్యారంగంలోని తన ఓటములను సవరించుకోవడానికని హిట్లర్ నూతనంగా సేనలని ఫ్రాన్సులోనుండి తెప్పించాడుకూడా. కాని ఆసేనలుకూడా రష్యన్లధాటికి ఆగలేకుండాపొయ్యారు. ఈయుద్ధ ఫలితం జర్మనులలోనిరుత్సాహాన్ని కల్పిస్తూన్నది.

లెనిన్‌గ్రాడ్ రంగంలో జర్మను సేనలవద్ద దొరికిన సైనికఉత్తర్వులో "ప్రస్తుతం యుద్ధపరిస్థితి చాలక్లిష్టంగా ఉండడంవల్ల యిక ఖైదీలనుగా శత్రువులని పట్టుకోవడంమాని శత్రుశేషం లేకుండా గాయపడిన సోల్జరునైనాకూడా చంపివేయవలసింది" అని వుందట. ఈసంగతివల్ల మనకు జర్మన్ బలహీనం బయటపడుతూంది. ఖైదీలకు ఉండే సరఫరాలమాదిరి సామగ్రిసరఫరా, ఆహార నియమాలు, ఆకలి, చలివల్ల జర్మన్ల పారిశ్రామిక శక్తి తగ్గిపోతూన్నది కింకర్తవ్యమ్, అని హిట్లర్ ప్రస్తుతం ఆవస్థపడుతున్నాడు. ఈపరిస్థితులలో టర్కీతో సంబంధబాంధవ్యాలు సరిగా సాగడానికి వీలులేదు. తానేమైనా గెలుస్తూంటే టర్కీ అభిప్రాయం తనకు అనుకూలంగా మారివుండునేమో? అదిలేకపోవడంచేతటర్కీనిలొంగదీసుకోవడానికి సామవాక్యాలు పనికిరావు. ఇంక టర్కీపైకి ఎత్తిపోవడమే బాకీవుంది. కాని ఆ సందర్భంలో రష్యన్లవలన బాధ మరీజాస్తి అవుతుంది. మధ్యప్రాచ్యంలోని కాకాసస్ ప్రాంతం నుంచి టర్కీపైగా మధ్యధరా ప్రాంతంవరకూ ఆకెన్లెక్ సేనాని అధీనంలో బ్రిటిష్ మిత్రమండలి సేనలు పొంచివున్నవి.

## లిబ్యాయుద్ధం:

లిబ్యారంగంలో బ్రిటిష్ సామ్రాజ్యసేనలకి అఖండవిజయం లభించింది. తూర్పు లిబ్యా (సిరనీకా) అంతా బ్రిటిష్‌వారి సామ్రాజ్యసేనల అధీనమై పోయింది. హాల్ఫాయాప్రదేశంలో ఇన్నాళ్లూ విరోధిరాజ్యాలసేనలు బ్రిటిషువారినిఎదిరించి ఉండినవి. ఈహాల్ఫాయాప్రాంతం ముఖ్యంగా ఉండే రెండుకోట్లను తనఆధీనంలో కలిగివుంది. నిర్విఘ్నంగా సేనలకు సాయ్యం ఈకోట్లను అక్షరాజ్యాలు సామ్రాజ్యసేనలకి నిరుపయోగ లేకి ఉండినవి. కాని ఇప్పుడు హాల్ఫాయా బ్రిటిషు సామ్రాజ్యసేనల వశమైపోయింది. ఇందుమూలాన నైలునదీ డెల్టాప్రాంతంలోంచి బెంగాజీకికాని ఆగేలా ప్రాంతానికికాని సరఫరాలు పంపడం త్వరగా వీలవుతుంది. ప్రస్తుతం రొమ్మెలుసేనాని తనసేనలను ఎల్ ఆగేలావద్ద నిలిపియున్నాడు. ఇక్కడ మిత్రమండలివారు ఎత్తికొడుతున్నారు. ఈ లిబ్యాయుద్ధంలో జయంపొందక పోయినట్లయితే దూరప్రాచ్యానికి మధ్యప్రాచ్యం ఆక్షరాజ్యాలకి సహకారం సంబంధం యేర్పడిఉండేది. కాని ఇప్పుడు మిత్రమండలికి ఇక్కడ విజయం లభించడంవల్ల ఇందుకువీలులేక పోతూంది. ఇంక మిత్రమండలివారు ఇంకా పురోగమనం సాగించి ట్రిపోలీపైకి ఎత్తిపోతారా? అనే సందేహం కలుగవచ్చు. ఈ పద్ధతి ఆకెన్లెక్ సేనాని లేసేఎత్తును బట్టిఉంది. జర్మనీ టర్కీగుండా ఎత్తివచ్చేట్టుగా ఉంటే అప్పుడు ఇక్కడ పురోగమనం సాగించడానికి వీలులేదుకాని ప్రస్తుతంలో టర్కీపైకి హిట్లర్ ఎత్తిపోవడానికి నిశ్చయిస్తాడనేది సందేహం. కాని ప్రజాభిప్రాయం సానుభూతి కావాలంటే నూతన విజయాల్ని సాధించవలసి ఉంది. అందుకోసం హిట్లర్ టర్కీపైకి ఎత్తిపోవలసివచ్చు. స్పానిష్‌వారిదైన మొరాకోలో జర్మను సేనలు అక్షరాజ్యాల సిబ్బంది అధికమవుతున్నారు. దీనిభావంచూస్తే హిట్లర్ నిరాశాపూరిత నిర్లక్ష్యంతో అన్నిరంగాల్లో ఒత్తిడిని కలుగజేయడానికి పూనుకోవచ్చు.

## జపాను సంరంభం:

పైవిధంగా మిత్రమండలి, జర్మనీవారి ఎత్తులను అరికట్టడానికి పొంచుకొనివుండడంవల్ల తూర్పున మలయాలో జపానుసంరంభంసాగుతున్నది. బలాల్నన్నీ యూరోపులోనే జర్మనీనిఅరికట్టి నాశనం చేయడానికి కేంద్రీకృతంచేయడంవల్ల మలయాలో ఆయుధసామగ్రిసరఫరా సరిగా చేయడానికి వీలు లేకపోయింది. జపాను సేనలు సింగపూరుదగ్గరకు తర్లిపోతున్నవి. 19 తేది వార్తలప్రకారంచూస్తే సింగపూరునకు ఉత్తరం 100 మైళ్ళ దూరంలో జపానువారు ఉన్నట్లు తెలుస్తున్నది. సింగపూరుపై విమానదాడులు అధికమౌతున్నది. మలాకా జలసంధిలోని జపాను నావలను బ్రిటిష్ వైమానికదళాలు ముంచడానికి ప్రయత్నిస్తున్నవి. మలయాలో ఇప్పుడు జపానీయులకు తీవ్రప్రతిఘటన ఏర్పడి ఉన్నది. ఇక్కడ ఆస్ట్రేలియన్ సేనలుకూడా జపానువారిని ఎదిరిస్తున్నవి. ఇక్కడికి ఇప్పుడు తగిన వైమానికసరఫరా చేస్తూన్నట్లు ఆస్ట్రేలియన్ ప్రధానమంత్రి ప్రచారం చేశాడు. సింగపూరుయొక్క ప్రాముఖ్యం అన్నిదేశాలు గుర్తెరిగిఉన్నవి. సింగపూరు పోతే మనవారికి పెద్ద దెబ్బ. కాబట్టి ఎంత త్యాగమైనా చేసి మిత్రమండలి దేశాలు సింగపూరును రక్షించాలి. జపాను విమానాలు మలయాను ఆనుకొని మలాకా జలసంధిచే వేరుచేయబడిన సుమిత్రాద్వీపంలోని వైమానిక ఆశ్రయాలపై బాంబులు పడవేసినవి. అంబాయినా ద్వీపంపైనాకూడా బాంబులు పడినవి. డచ్ తూర్పుఇండియాద్వీపులలో ప్రతిఘటన తీవ్రపరచడానికి ఏర్పడిన సేనాని జేనరల్ వేవెల్ అని బటేవియా చేరుకున్నాడు. ఈయన మలయా యుద్ధరంగంలోని పరిస్థితులను స్వయముగా గమనించిపోయినాడు మలయాలోని సామ్రాజ్యసేనలకన్నా జపాను సేనలు అసంఖ్యాకంగా ఉంటూన్నవి. తగినంత వైమానిక సరఫరా సైనికసరఫరా జరిగితేనే కాని మనకు ఇక్కడ ఉపయోగం కనపడదు. మలాకా జలసంధిలో జపానువారు ప్రబలినట్లు కనబడుతూండడంవల్ల జపానువారు తమసేనల్ని దింపడానికి ప్రయత్నం చేయవచ్చు. ఇందుకు సామ్రాజ్యసేనకి తగిన సహాయంకావలెను. ఆస్ట్రేలియన్ విమానాలు జపానువారి కారోలిన్ దీవులపై విమానదాడులుచేసి అక్కడఉండే నావలను 18 తేదినాడు ముంచివేసినవి. ఫిలిపైన్ దీవులలో జనరల్ మెకార్థర్ జపానీయులదాడిని ప్రతిఘటించి నిలిచియున్నాడు.

బర్మాహద్దులోయుద్ధం జరుగుతూంది. టెనాసరింలో టావాయ్ మయుత్తాకోట్టపైన ఈయుద్ధం జరుగుతూంది. ఈప్రదేశంరంగూనుకు 280 మైళ్ల దక్షిణంగాను, థాయ్‌లాండుహద్దుకు 25 మైళ్ల దూరంలోను జరుగుతూన్నది. బర్మాపై థాయ్‌లాండు ద్వారా జపానీయులు ప్రవేశింపతలచుకొంటే చైనీయులు రంగంలోనికి ఉరుకుతారు. ఇందుకోసం వార్లుకాచుకొనియున్నారు. చైనాలో జపాను ముప్పతిప్పలు పడుతూంది.

## అమెరికా - ఇంగ్లాండు సంసిద్ధత:

ఉత్తర అమెరికాకు వెళ్లిఉండిన చర్చిలు ప్రధాని ఇంగ్లాండు చేరుకున్నాడు. వీరి ఈప్రయాణ ఫలితంగా ఇంగ్లాండు అమెరికాల మధ్యనుంచి ఒడంబడికకుదిరి ప్రస్తుత యుద్ధంలో పూర్తి సహకారంతో అన్ని కార్యాలను సాగించగలందులకుగాను మార్గం ఏర్పడింది. దీనికి ప్రతిగా జర్మనీ, టోకియో, ఇటలీలమధ్య బెర్లినులో 18 తేదిజనవరినాడు ఒకఒడంబడిక ఏర్పాటు అయింది అని నేడే వార్త తెలుపుతూంది. ఈ మూడురాజ్యాల "సర్వసాధారణ శత్రువు"పైన అన్ని విధాలా యుద్ధం జరపడానికి ఆలోచించుకుంటారు. వీరి సమాలోచనాతంత్రం ఊహిస్తే, జర్మన్ టర్కీ ద్వారా మధ్యప్రాచ్యాన్ని ఆక్రమించి సూయజ్ కాల్వను స్వాధీనపెట్టుకుంటే, తద్వారా సముద్రమార్గంగా తూర్పుపసిఫిక్‌లో జపానుతో చేతులు కలపవచ్చుననే తంత్రం పన్నివుండవచ్చును. కాని దీన్ని అరికట్టడానికే బ్రిటను, అమెరికాలు చేతులుకలిపి పనిచేస్తున్నవి. మధ్యప్రాచ్యంలో మనవారికున్నబలం, లిబియాలో మనవారి విజయం, ఇవిరెండు జర్మన్ యువ్యూహాలు సాగనివ్వకుండాచేసే ప్రతిబంధకాలు—

ఇంతకు గాంధారి అన్నట్లు "యతోధర్మస్తతోజయః" తప్పదు.

20—1—1942.


నకిలు మందులనుచూచి మోసపోకుడు




అమృతాంజనము

అన్నినొప్పులను నిర్మూలించుటయందు

40 సంవత్సరములుగా ప్రఖ్యాతి గాంచిన

దివ్యామృతము

అమృతాంజన్ లిమిటెడ్: బొంబాయి, మద్రాసు, కలకత్తా.

కూలివారు కావలెను

కక్కరాయిని త్రవ్వుటకు రెండువేలమంది కూలివారు కావలెను. మగవారికి రోజుకు తొమ్మిది అణాలు, ఆడవారికి రో[illegible]లుగు అణాలు, పిల్లలకు రోజుకు మూడు అణాలు. పనిచేయుటకు గడ్డపలుగు, పార, [illegible], మట్టికట్ట వుండవలెను. ఇప్పటినుండి తొమ్మిది నెలలు పనివుండును. గృహములు ఉచితము. కాబట్టి బయలుదేరి రావచ్చును. అడ్వాన్సులు కూడా యివ్వబడును. పనిజేయు స్థలము: నెల్లూరుజిల్లా, సూళ్లూరుపేటకు తూర్పుగా 7 మైళ్ల దూరము గానున్న అటకానితిప్ప గ్రామము.

వివరములకు:—డాక్టరు అమృతం కోటయ్యనాయుడు,

అటకానితిప్ప, సూళ్లూరుపేటపోస్టు, నెల్లూరుజిల్లా.

కేసరి రత్నత్రయము

లోధ్ర

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు బుతుశూల, బహిష్టికాకుండుట, అకాలబహిష్టి, మైల జాస్తిగాను, తక్కువగాను పోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, మూత్రకావరము, కీళ్లనొప్పులు, అరికాళ్లు, అరచేతులు మంట మొదలగు స్త్రీ మర్మవ్యాధులను కుదుర్చును.

వెల 12 ఔ. రు 3; 6 ఔ. రు 1_10_0.

అమృత

రక్తశుద్ధి ద్రావకము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్లనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, నిస్సత్తువ, కడుపులో మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతిని సుఖమునకు తేజస్సును యిచ్చును.

వెల 12 ఔ. రు 3; 6 ఔ. రు 1_10_0

అర్క

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషమ, శీత, సన్నిపాత ఆగంతుకాది సమస్త జ్వరములను నివర్తించును.

వెల 6 ఔ. 2_4_0; 3 ఔ. 1_4_0;

1 ఔ. 0_8_0.

కేసరికుటీరం లిమిటెడ్,

రాయపేట : : మద్రాసు

బ్రాంచి:-4083, స్టేషన్‌రోడ్, సికింద్రాబాదు.

నమ్మకమయిన నగలవర్తకులు

గుండాల పేరారెడ్డి

చిన్నబజారు - నెల్లూరు.

మీకు కావలసిన నగలు సిద్ధముగా తయారు చేయబడి యున్నవి. లేనిచో ఆర్డరు యిస్తే వెంటనే చేసి యివ్వబడును.

# మా రాము-స్మృతి

— ప్రాణకా కనకమ్మ

[ నిండుమొగ్గవిరిసి తావులువిరజిమ్మేవేళ, యే అజ్ఞాతసాధువో దేవతార్చనకు నెమ్మదిగా కొనిపోయినట్లు, గుణసంపన్నుడై కాశీహిందూవిశ్వవిద్యాలయములో ఉన్నతవిద్య నభ్యసిస్తూ, ఆకస్మికముగా దివంగతుడైన అబిడ్డ స్మృతిపథాన్ని నిలిచినప్పుడల్లా రాలిన అశ్రుధారలే యీ పద్యాలు : ]

రామునిపేరదో హృదయ
రంజనమైగడుగూర్చ, నాశ్మ వి
శ్రామము పిల్పులోనమెని
సర్గసుఖమ్ముక కోరికేడి నీ
నామము గూర్మిపెట్టుకొని
నందులకా యది చాలకిట్టు లా
నామమె నిత్యతారక మై
నర్పుసుతుంగయి కొంటివీశ్వరా!

శ్రీ మహాకాశికాపురీక్షేత్రసీమ
విమలవాహ్ని తీర్థపవిత్రవాటి
స్వామి నీ దివ్యగుణసౌరభమునకలరి
మంత్రపుష్పమ్ము గాగ సమర్పగొనెనో?

కమలకాంతి వెన్నెలపెంచు కొనెడుపూవు
పూవు; ఒక్కగానొకకుల దీపకమ్ము!
వెలుగులీనకనె, అర విరిచుకముననె:
స్వీకరించితివయ్యా, నివేదనమ్ము!

భవిమలస్నిగ్ధరుమల వజ్రముని ఆశ
పొందితిమిగాని స్వచ్ఛకరుప్రాకలిక
కాన్కనర్పింపబోవ హృత్కమలపాలి
ప్రభున కైతివె స్వాత్మనీరాజనమ్ము!

భౌతికమ్మైన జీవితప్రాప్తిలోన
విషమకల్యపరీక్షగావించి తుదకు
తక్షకేసిగ వహ్ని పరీక్ష దేవ!
నిగ్గుదేరుటో! దగ్ధమ్ము నేయొనర్తో?

నీవుదయించుటాది జననీ
జనకుల్ తమ కేళ సేవలో
జీవితయాత్రలంకితము
చేసికొనంగ, పరార్థజీవ నే
నావిధి గూర్చినావు ప్రథ
వమ్మయి;-ఆ స్తనుమ్ము గాంచికే
నావధి పారమార్థిక
తపస్సులచెల్లగ ముక్తిగాంచితే!

ప్రథితగుణవర్తనముల నగ్రజ యనదగు
అక్క వెంకటసుబ్బమ్మ యరిగెనిటు వె
వెనుక ముందుల మాటాడుకొనిరో మున్ను,
స్వర్గసీమలవిహరింప జనితిరయ్య!

మీకయి యెన్నివొపాళలవు
మేరలలో విహరింప ఉత్తమా
లోకవ దేశముక్తికి ప
లంగులు జిమ్మదురంచు; లోకమే
చీకటి గాగ కష్టవిధి
నీ! తుతికమ్మువ తాయమారుగా
మాకనుమోపి పోయెను కను
మాలత్ప్రాక్తన మంచునవ్యముల్!

కమలకు విందులై బెరుగు
గాదిలిబిడ్డల దీసుకొంచు మో
మున చరమేశ్వరుండు మని
పూసె, విలాసవిధానమేమొ; దా
నిని తుదువంగలేక నటు
నిల్పుకొనంగనులేక మాసిపో
యిన హృదయాలచీకటి గ్ర
సింపగ జీవనసంధ్యలేసుతే?

పాలబుగ్గలలో నె మీ భావికీవ
మధుర కాంతులు రేఖలు మలుచుకొనియె:
అది ప్రకాశించి లోకమ్ము కందువేళ
కాలదేవత భరతవాక్యమ్ము పాడె!

అహా! మసంతతి గలుగకేదన్నలోని
కోరికయు కోరతయుగూడ దీరునటుల
గుణనిధానము లైపుట్టి ఋణముదీర
పోయితిరె తండ్రి! కైవల్య పుణ్యగతుల?

ఇది నీదెంతటిభాగ్యమో పరమ యో
గీంద్రాదులున్ భక్తిసం
పదలన్ ధారలువోసి గోరుకొను ని
ర్యాణమ్ము కాశీపురిన్
హృదయమ్మందున గూర్మిహత్తుకొను వి
శ్వేశుండు కైసాచి పాం
ద్ర దయా పొంగవిలోకన ప్రథమహా
శ్రావ్యస్తిన్ ప్రసాదింపవో!

అనయము పరార్థజీవను లైచరించు
అమ్మయును నాన్నయును చేయు నార్మికపసా
పండిన మహాన్ముల్లోన తావక వినిర్మ
లాశయమ్ములు సాఫల్య మందుగాక.

— —

## వానచినుకు

(గొంగళ్ల ఉమామహేశ్వరంగారు)

వారిదమొండు మేఘంబు వదలిపడిన
మసుమనిట్టుల పలువరు మననునందు
వ్యసనముంగాంచె "నయ్యయో పదిలమైన
పీటమందక వెక్కైని విడువబడుదునె?"

"ధూళియందునగలయుదునో విశాల
అగ్నిరూపంబునో లేక పరినదిరము
నాదుంగూలుదునో దేవ! నాయదృష్ట
మెట్లు లిఖయించినాడవో యెదిగతియొ"?

అని యిట్లాజలబిందు వాకపమువం
దత్యంత సంతాపమున్
గనుమున్ భూపతనంబుగావపుడు పెన్
గాలిందూలి సౌందర్యపూర్
ణనిదాఘాను క్తి పుటాంతరస్థితము నై
ఖద్యోతమానోజ్వలం
బును నైమౌక్తికమయ్యె నబ్లియుగ గా
బున్యంపుగాలంబునన్

మానవు లీకంకణమిక్ష
మానియునిలుపికి భాగ్యములగాం చెదిరె
వ్వానికి నెయ్యది ప్రాప్తం
బౌనట్టిపదంబు లభ్యమగు సుకృతమునన్.

(ఇయ్యది యొక హిందీపాత్రములోని "ఏక్ బూంద్" అను పేరున నొప్పు నాలుగుపద్యములు గల పద్యపాఠమున కనువాదము)

— —

## మన్నేపల్లి రామకృష్ణరావుగారి నిర్యాణము

— భైరవరసు హనుమంతరావుగారు

(బొంబాయి)

శ్రీ మన్నేపల్లి రామకృష్ణారావుగారు స్వర్గస్థులైరని "జమీన్ రైతుపత్రిక" ద్వారా తెలిసికొని చాల విచారించితిని. ఆయన నాకన్న పెద్దవారు. అయినను నేను జర్నలిజమునందు ప్రవేశించు నుద్దేశముతో నెల్లూరును 1920 లోనువిడువకముందు నేను వారపత్రిక ఆరంభించదలచి యుంటిని... [partial] నెలువడువరకును, తరువాత నేను మద్రాసులో నుండినంతకాలమును మాకిరువురకును యెంతో మైత్రియుండెను. నాచసితనమున నెల్లూరులో అప్పట్లో మా కొందరు పెత్తనమున నుండిన విద్యార్థిసంఘమునకును గోఖలే గ్రామ్యవర్గమునకును, మిత్రులు బి. వి. ప్రసాదరావుగారిద్వారా నాద్వారా, సలహానొసంగుచుండెడివారు. వారు జిల్లాకోర్టులో నుద్యోగమును వదలుకొని, తెలుగు వారపత్రికను స్థాపించి ఆ పత్రికాలయమునందు తనకు సహాయ్యము చేయుటకు నన్ను తీసికొందునని చెప్పియుండిరి. ఉద్యోగమును వదలుకొనిన ఎంతోకాలమునకుగాని వారపత్రికను స్థాపించుటకు ఆయనకు అవకాశము గలిగినదికాదు. అయినను జర్నలిజమునందు ఆయనకు మొదటినుండియు చాల అభిమానము.

నెల్లూరుజిల్లాయందు జరిగిన ఆంధ్రదేశ గ్రంథాలయసభ, శ్రీ కొండ వెంకటప్పయ్యగారి అధ్యక్షతన జరిగిన ఆంధ్రమహాసభ మున్నగు సభల విజయమునకై ఆయన చాల కృషిసలిపిరి. మరెన్నో యుద్యమములందు ఆయన ముందంజ వేయుచుండిరి. ఆ నేకసమయముల పలుకుబడిగలిగిన నాయకులు పలుకుబడి సంపాదింప నిశ్చయించుకొనిన న్యాయవాదులు రామకృష్ణారావుగారి సలహాను గైకొనుచుండుట నేను స్వయముగ నెరుంగుదును.

గడచిన సంవత్సరము (1940) మే నెలలో నేను ఇచ్చటనుండి నెల్లూరుకు వచ్చినపుడు వెనుకటి మైత్రిని మరువక ఎంతో అభిమానముతో నన్నుగూర్చి అడుగుటయే గాక ఇచ్చటి మా యాంధ్రసభ, తెలుగు సేవాసంఘము, మున్నగు సంస్థలు చేయుచున్న కార్యములన్నిటినిగూర్చియు శ్రద్ధగా తెలిసికొని సంతసించిరి. అప్పటికే ఆరోగ్యము తిన్నగా లేకున్నను మిత్రులందరమును కలసికొనవకాశముగ ఉపహార సమావేశమును మిత్రులు వెన్నెలగంటి రాఘవయ్యగారు ఏర్పాటు చేయగా, అంతకు పూర్వము ఇంటినుండి కదలి కొన్ని మాసములైనను, రామకృష్ణారావుగారు ఆసమావేశమునకు వచ్చిరి.

రామకృష్ణారావుగారి సేవను ఇటీవల పదిసంవత్సరములనుండి ప్రజాహితజీవనమున పాల్గొనెడి యువకులును, కళాశాల విద్యార్థులును వివరముగ నెరుంగకపోవచ్చును. కాని అంతకుపూర్వం నెల్లూరుజిల్లా రాజకీయములలోగాని, సంఘ సంస్కరణోద్యమునందుగాని, సంఘసేవయందుగాని ఏదోవిధముగ పాల్గొనుచుండినవారము యెవరుగాని మరువజాలరు.

— —

## సైదాపురం.

కరలకంటోలువిషయమై 13-1-43 న అధికారులు సభ గావించారు. రాత్రి వర్తకులతో సంప్రతించారు. రాత్రి నిషేధంలో ఆకాశవాణి ఏమిచలికిందోగాని తెల్లవారి ఫలితం 7½ ఇచ్చిన్నచో 7 సేర్లుగను, 8 1/8 ఇచ్చున్నచో 8 సేర్లుగను తేలింది.

— ఏ. వి.


## విశ్వనాథనేత్రాంజనం

కంటిపొరలు, పుశ్లులు, దుర్మాంసము మొదలగు సమస్త కంటివ్యాధులను అపరేషను లేకయే అతిశ్వరలో కుదుర్చును. వెల 15 గ్రా. రూ. 1-0-0 ముందుగా పంపువారికి పోస్టేజి ఉచితము.
విశ్వనాథ ఆయుర్వేద వైద్యశాల, ఒంగోలు.



## డోంగ్రేగారి బాలామృతము


బలహీనమైన బిడ్డలకు పుష్టియున్ను, బలమున్ను ఆరోగ్యము నిచ్చును.

కొరడ్ల కామాక్షయ్యగారి పక్షవాత నివారిణి డిపో.

మా "భువనేశ్వరి గుళికలు" (రిజిష్టర్డు) పక్షవాతం, ధనుర్వాతం, పుచ్చు, తిమ్మెరలు త్వరలో గ్యారంటీగ కుదుర్చును. శ్రీ కామాక్షయ్యగారి ఫోటో (ట్రేడ్‌మార్కు)గల ఔషధము మాత్రమే వాడుడు. యింతకుమించినది ప్రపంచములో లేదు.

6 రోజులకు ఔషధముల సెట్టు రూ. 6-0-0 ప్యాకింగు పోస్టేజి ప్రత్యేకము.

కొరడ్ల వెంకటప్పయ్య,
నేటివ్ డాక్టర్, పక్షవాత స్పెషలిస్టు
... వీధి, నెల్లూరు.




ఒకసారి "వెల్‌కమ్‌బీడి" త్రాగిచూచిన దాని సువాసన, శ్రేష్ఠత మీకు తెలియగలదు.

## నమ్మకమైన నగల దుకాణం

నమ్మకము, త్వరగా యిచ్చుట, కొత్తరకాలు.
మిటికి ప్రసిద్ధికెక్కిన అంగడి ఇదే

★

గుండాల వెంకట సుబ్బారెడ్డి & సన్స్
చిన్నబజారు :: నెల్లూరు.

జమీన్ రైతు

23-1-1942

## ఇది సమయం కాదా?

బార్డోలీలో వర్కింగుకమిటీ సమావేశమైన తర్వాత పదిహేను రోజులకు వార్ధాలో ఏ. ఐ. సి. సి. సమావేశాన్ని తలపెట్టినపుడే, బార్డోలీ రహస్యమును దూరజ్ఞులు గమనించారు. బార్డోలీ తీర్మానాలు వార్ధాలో అంగీకరింపబడ గలవనీ, మహాత్ముడు నాటకాన్ని కూలంకషంగానడిపిస్తాడనీ అనుకున్నాముగానీ, మహాత్ముడు సిద్ధాంత రాద్ధాంతాలతో చేతులు కడుగుకోనునని మాత్రము ఎవరూతలంచలేదు. ఆ పొరబాటు వార్ధాలో సవరించుకొన్నందుకు అందరూ సంతసించారు కూడాను.

ఇంతకూ బార్డోలీ,వార్ధా,సమావేశాలు రాజకీయ చదరంగాలు. బ్రిటనువేయుచుండిన ఎత్తులకివి ప్రతిఎత్తులు. బార్డోలీ అనంతరం, మహాత్ముని హృదయాన్ని పరిశీలించిన బ్రిటిషు మంత్రులు, సత్యాగ్రహులనైనా నిరభ్యంతరంగా విడుదల చేసేగూడా, తిరిగీ పాతపాట పాడినారంటే, బార్డోలీలో కాంగ్రెసు రెండుముక్కలైందని కలిగిన సంతోషమే కారణము. వార్ధాలో మహాత్ముడు తన పవిత్ర సిద్ధాంతాలకు తిలోదకాలిచ్చి, ఎ.ఐ.సి. సి. లో కలుసుకున్నాడంటే, బ్రిటిషు మంత్రులందేర్పడిన మతిభ్రమను తొలగించుటకే ననుకోవాలి.

చర్చిలుప్రధాని ప్రస్తావనలో 'శత్రువులు ముఖద్వారంలో వుండేటపుడా యీ చిక్కు ప్రశ్నలను లేవదీసేది.' అన్నాడు. తమనెత్తురులో నెత్తురు, మాంసములో మాంసమునైన ఐర్లండు గానీ, దక్షిణాఫ్రికాగానీ, ఆస్ట్రేలియాగానీ, నేడుచేసేపని ఏమిటో? శత్రువులు ఇండియా వాకిట్లో కూర్చున్నపుడు కూడా భారతీయులకు ఆత్మ సంరక్షణాధికారం ఇవ్వదలంపని పెద్దలు, శాంతిసమయంలో జవాబు చెప్పుదురా! ఇక మనచర్చిల్ ప్రధాని ఇండియాకు క్రొత్తవాడా!

కాంగ్రెసు తన సర్వస్వాన్ని సమగ్రంగా బ్రిటను పాదపద్మములకు సమర్పించు కుంటాననా, జిన్నా-గాంధి గారలు చేతులుకలుపుకున్నా, హిందూ మహాసభ ఊరకున్నా, సంస్థా

## తిరుపతిదేవస్థానం ఎస్టేట్ న్యూస్ రీల్.

—ఆపరేటర్.

సాంబమూర్తి గారి మహోత్సాహాలు-

తిరుమలతిరుపతి దేవస్థానములకమిషనరు గారు రైతులతో ఇంగ్లీషుమాట్లాడడం, రైతులకు తెలిసేందుకు తహశీల్దార్లు, రివిన్యూ ఇన్స్పెక్టర్లు ట్రాన్సులేటర్లుగా ఏర్పడడం వాడుకైపోయింది యీ యెస్టేటులో.

*

స్పెషల్ రివిన్యూఆఫీసరువారి రికార్డ్సుఆఫ్ రైట్సు ఫైనల్ ఎంక్వైరీలో వేలంజేరి గ్రామ చెరువు కలుజు కలంగల్ అనుసరించి సివిల్ ఇంజనీయరుగారు ఎక్కువగా కట్టవచ్చునంటే కమిషనరుగారు లెవల్ ఎక్కువ చెయ్యరాదని గట్టి పట్టు పట్టినాడట.

*

కచ్చినాడు తాలూకాతహశీల్దార్, గ్రామాలకు వెళ్ళినప్పుడు వసతులు ఏర్పాటుచెయ్యడం లేదని రివిన్యూయిన్స్పెక్టర్లను దబాయిస్తు, పెన్నాలూరు చేటఫిర్కా రివిన్యూఇన్స్పెక్టరువారితో ముఖాముఖి పోరాటం పెట్టుకున్నాడట.

*

ఎస్టేటు సర్వీసులో ఆక్టింగుగుమాస్తాగా వుండిన పెద్యేటి గోపాలకృష్ణమూర్తి గారిని కమిషనరుగారు సీనియారిటీని గమనించకుండా యీ మూర్తి గారియెడల యే కారణంచేతనో పక్షపాతంగా ప్రవర్తించారట.

*

కమీషనరు గారు ఎస్టేటును ప్రభుత్వాని కప్పజెప్పడానికి చేసిన విశ్వప్రయత్నాలు విఫలం కావడంచేత యెస్టేటు ఫారెస్టులనైనా గవర్నమెంటు స్వాధీనం చెయ్యడానికి ప్రయత్నించాడనీ కమిటీలో యీకుట్రలు సాగలేదనీ అంటారు.

*

త్వరలోనే ఈకమిషనరు సాంబయ్యపంతులుగారు రిటైరుఅవుతారనీ, వారిస్థానే అడ్వైజరు ప్రభుత్వంవారు రిటైర్డు ప్రెసిడెన్సీ ఆఫీసరుగారిని నియమించబోతారనే వదంతులుగలవనీ, సంస్థాన రహస్యాలు తెలిసిన యువకుని ఆపనిలో వేస్తే బాగుంటుందని ఊరివారి అభిప్రాయంగావుంది.

*

కాళహస్తి డిక్రీ వాయిదా దాటిపోయింది కదా, అసలుకు ఫైలే అదృశ్యమై పోయిందని రూమరు. దీనికి జవాబు ఎవరుచెప్తారు?

---

నాలు సరేలన్నా, బ్రిటను అధికారాన్ని వదలుకొంటుందన్నది కలలోని మాట. స్వాతంత్ర్యం పొందిననాడు ఆలోచించుకోవలసిన హింసా-అహింసా సిద్ధాంతాన్ని యిప్పుడు లేవదీసి అనవసర చర్చలను కొనితెచ్చుకొని, మనలో మనము మనస్తాపాలపాలగుట మాత్రం విచారకరం. ఎన్నిఅభిప్రాయ భేదాలుండినా మనస్తాపాలు కలిగినా, అన్నింటిని అవతల పెట్టి గట్టిగా ప్రమింగి, ఎల్లరును కాంగ్రెసు మహావృక్షానికి అండమై నిలబడడమే ప్రస్తుతకర్తవ్యం. తక్కువేదాంతాలన్ని తర్వాత.

---

## నెల్లూరు ముచ్చట్లు

### కోవూరు గృహప్రవేశం

సన్నపురెడ్డి శేషురెడ్డిగారి అపూర్వదానంతో పునీతమైన కోవూరులో సన్నపురెడ్డి కృష్ణారెడ్డి గారు ఇంద్రభవనంగట్టి నేడు (23.1.42) గృహప్రవేశ మహోత్సవం ఆడంబరంగా జరుపుతున్నారు. సంగీతము, హరికథ, కృతిసమర్పణ ఇత్యాది కార్యక్రమం జరుగుతున్నది.

"దానము, భోగము, నాశము, పూనికతో మూడు గతులు భువి ధనమునకున్"

అన్నాడు.

మొదటిది సన్నపురెడ్డి శేషురెడ్డిగారి వంతుకు, రెండవది ఈ కృష్ణారెడ్డిగారి వంతుకు, మూడవది దామవరపు కోదండరామిరెడ్డిగారి వంతుకు వచ్చినవి.

మహోత్సవివరాలు చెప్పదగినవి వుంటే వచ్చే మాటు.

### పరామర్శ

యం. ఎ గుమ్మం వెంకటసుబ్బరామయ్య గారి సహధర్మచారిణి అకాలమృత్యువు వాతబడింది. పాపం! పిల్లలు సంసారం—

నరసకవి పెంచర్ల రామకృష్ణయ్య గారికి పితృవియోగం. ఎంత వృద్ధుడైనా వాత్సల్యబద్ధుగదా!

పాపం! అల్లూరు నరిశెట్టి పిచ్చయ్యా మంచి వైద్యుడు. "ఎచ్చటనుండి వచ్చితివి అచ్చటికేగుట నైజమేకదా!"

పాటెంపాడు లక్షలుకూడబెట్టి పోయిన దామరపు కోదండరాంరెడ్డిగారి ఏకైకపుత్రుడు చంద్రారెడ్డి, 18 సం॥ల వయస్సు, 5-వ ఫారం చదివే విద్యార్థి, 13 తేది జబ్బుచేసి 18 తేది చనిపోయినాడు. అబ్బ! కఠోరవార్త.

బిడ్డలు సద్గుణ సంపన్నులగుటకు, చిరంజీవులగుటకేగదా తలిదండ్రులు వ్రత, దానాది సత్క్రియలాచరించుట—

ఈనాడు తండ్రి కోదండరామరెడ్డిగారు జీవించియుంటే అర్థమయ్యేది.

### కోడూరుడ్రామా

18 తేదిరాత్రి రామదాసు నాటకం ప్రదర్శించారు హిందూమహాసభ సహాయార్థం.

పిచ్చయ్యలో వ్యాగోత్సాహం, కృష్ణారెడ్డిలో పాట, రంగనాయకిలో అందం, రమణారెడ్డిలో చెలాకీ ప్రశంసార్హం. రు 40 లు హిందూమహాసభ సహాయార్థం ఇచ్చినందుకు వందనాలు.

### వేగూరుసమ్మె - గాంధిగారు

అరుగా 10 మంది 21 తేది అరెస్టుచేశారు వేగూరుసమ్మె విషయం గాంధిగారివరకు పోయిందనీ, పిల్లు కూలీలవలెనే వ్యవసాయకూలీలుగూడ సమ్మెచేయడానికి అధికారం వుందని గాంధిగారు అంగీకరించారనీ రాఘవయ్యగారు చెబుతున్నారు.

రమణారెడ్డి గారూ!

"అఖిలభారత కాంగ్రెసుధ్యేయ మొకటి యొక్కని దారి వేరె యొక్కనిదారు"

ఇహనైనా రాజకీయకథనాలకే దేశకాల పాత్రాల గమనించి నడుచుకొననివ్యక్తి, దేముడు దర్శనానికి నోచుకొడరాడుసుమా!

*

దవ్వూరు బలరామిరెడ్డిగారికేసు అప్పీలు వాయిదా లే 13-2-42 కి వేశారు. బెయిలుమీద విడుదలకు 22 తేది ఉత్తర్వుఅయింది.

*

జగదేవిపేట మునసబును 18 తేది సా॥ 6 గం॥కు పూరిజిలుగుల దవడలు వాయించారట. ఆసుపత్రిలో వున్నట్టువార్త.

*

వంచిపాటికేసు సెషన్సుకోర్టుకు పోయింది.

*

వకీలియాసర్వీస్ ఇస్కపల్లి- నెల్లూరు బస్‌లో 18 తేది మధ్యాహ్నం ప్రయాణీకురాలు శేషమ్మ చేతిలో వైపెన్నును పెరుక్కొనడం చెక్కింగ్ ఉద్యోగి జాఫర్‌వలీ తప్పు; ఆమెవద్ద అల్లూరులోనే చార్జి వసూలుచేయక 4 మైళ్లు దాటిన తర్వాత మోపూరుకుదక్షిణంగా దారిలో ఆమెను దింపడం కండక్టరుతప్పు. ఇవి రెండు క్రిమినలు వ్యవహారంవల్ల ఆమెపైనున్న కసిమీద జరిగినదనే మా తీర్పు.

*

జిల్లాబోర్డులో ఖాళీఅయిన బుచ్చి, కోగోలు, కావలి స్థానాలకుతిరుగా ఎలెక్షన్ జరుపుతున్నారు. కాంగ్రెసువారు మూగనోముపట్టారు—

గత 15 తేది నామినేషన్‌లు—

బుచ్చిఫిర్కా:- ఇది డా. వెంకటకృష్ణారెడ్డి, కాంగ్రెసు తలతిక్క ఆజ్ఞలచే ఖాళీచేసినది. దీనికెవ్వరువామినేషన్ వేయలేదుకానిఉదయాపాత్రం కాగొల్లువాడువాస్తవ్యులున్నా, అరవిందుని శిష్యుడు సర్వసంగ పరిత్యాగి తిక్కవరపు వెంకట్రామిరెడ్డిగారి బావమరిదిన్ని, కాంగ్రెసు గోత్రీయుడున్నా అయిన జక్కా బలరామిరెడ్డిగారు నిలుస్తారట. జక్కా పట్టాభిరామిరెడ్డిగారి దయవల్ల పోటీ వుండదనే అశరీరవాణి పలుకు-

కోగొల్లుఫిర్కా:- కూరపాటి పేరారెడ్డిగారి స్వర్గారోహణతో కాళీపడ్డది సీటు. తే 15 ది ఆమెరిశెట్టి వెంకటసుబ్బయ్య పోటీలేకనే ఎన్నుకొబడ్డాడు. కావలిసీటుకు శెవూరు వెంకటసుబ్బయ్యగారు.

### లక్షరూపాయల దానం

లక్షరూపాయలదాతసన్నపురెడ్డి శేషురెడ్డిగారు చనిపోయింది 10-12-41 తేదిన. వారి విల్ నామా రిజిస్టరుఅయింది 23-12-41 తేదిన. ప్రెసిడెంటుగారు ఇంతవరకు ఏమీ పట్టుదలతో పనిచెయ్యలేదు. దానపుఆస్తిలో చేర్చి ములుమూడిభూములో చెట్లుగొట్టి ఎవరెవరో పంచుకుంటున్నారట. ఇది ప్రెసిడెంటు గారికి తెలియజాలవాడు తెలిసింది ఇంకా ఏ చర్యలుపుచ్చుకోలేదు. రెడ్డిగారూ! వెంటనే పోలీసురిపోర్టుపెట్టి చర్య పుచ్చుకోకుండా ములాహిజాచూస్తే అపవాదం వస్తుంది. సుమా! జాగ్రత్త!!!

### నెల్లూరులో మోహరం

మద్రాసు గవర్నమెంటువారి సాహో వర్షంచికాబోలు ఈసారికి నెల్లూరులో మొహరంపండగలో పులివేషాలకుఅధికారులు లైసెన్సులుఇవ్వలేదు. పండగకు మూడురోజులు ముందు ఉత్సవంచేసుకున్న ముసల్మానులు పెద్దలు వింపమూడవని తీర్మానించుకున్నట్లుంది. మనలో మనం సరిదిద్దుకోలేక మూడవ మధ్యస్థానానికి పోతే యేమౌతుందో చూడండి! —విమర్శకుడు.

---

30-1-42

# బుచ్చి-కేసు తోసివేశారు.

"అల దొడ్లన్వయ వంశసంవృత మహాబాద్యానంబు, అప్రక్కనే
కలదొక్కండట హత్యదేవళమునున్, కాసారమున్, దాని కి
వల మందార సుమార్చనాలయము రుక్మీధామమున్, తూర్పునన్
వెలిగించెన్ మును పట్టయాఖ్యయుడు నవ్వీధిన్ యశోదీప ము
జ్వలమై నేటికి ఆరిపోవదుగదా! జాతీయశావాస నో
త్సల మచ్చోటనె కాని జమ్మునిపుడున్, దక్షిణంబుగా వచ్చినన్
మలిదేవినది పారుచున్న దదియే మా పాళెము—

దీన్నే బుచ్చిరెడ్డిపాళెమంటారు. ఇచ్చట 11-6-41 తేది శ్రీయుత హాజ్పామియ్యాసాహెబ్ బహదూర్ గారిని, విప్పగుంట వెంకటకృష్ణారెడ్డి గారు కౌగలించి పట్టుకోగా కోటఅబ్బయ్య శెట్టి, శైవ శంకరయ్యగారలు వరలోనుండి తమ బిచ్చువాలను ఝళిపించి హరహర్ మహాదేవ్ అని యుద్ధఘోషలతో పొడ్చినారని జంగం సుబ్బయ్య స|| ఇ|| కేసు పెట్టాడు—

ఇంతింతై మరియింతయై కడకు నంతై చివరకంతై రెడ్డోరి గుమ్మడి కాయంతై హిందూమహమ్మదీయ ఘర్షణవరకు దెచ్చి అధికారుల క్రూర దృష్టి, కోదండరామస్వామిగారి వక్రదృష్టి, ఏకీకృతమై 7 మాసాలకథనడిచి మొన్న 15 తేది కనకమండగ ఉత్తరాయణ పుణ్యకాలంలో జిల్లా జడ్జిగారు తోసివేసిరి. సాక్షులు పిర్యాదిబంధువులు యిద్దరు, దొడ్లావారి క్లీనరు, ఇంకొకరు. అక్లీనరు సరిగ్గా సాక్ష్యం చెప్పలేదని ఆ కారు కోపంచేసుకొన్నదో ఏమో? అతగాడు మాత్రం పాపం! వీధుల్లో వ మా జ్ చదువుతున్నాడు—

ఈకేసులో వకీలు జానకి సంగం రామయ్యగారు ముద్దయిలతరఫున వాదించారు.

—పౌరుడు.

## పొన్నలూరు రెడ్డిగారి ఔదార్యము

గూడూరులో గొప్ప మైకా వ్యాపారము జేయు మాజీ కాంగ్రెస్ ప్రెసిడెంటుగారైన శ్రీ పొన్నలూరు వీరరాఘవరెడ్డిగారు తే 20 ది తన నుందరమయిన నూతన గృహ ప్రవేశ సందర్భమున, తమ ఫ్యాక్టరీలో పనిచేయు కార్మిక స్త్రీలకు ఒకొక్కరికి ఒకచీర, పకరవిక వంతున నుమారు 250 మందికి పంచిపెట్టిరి. ఫ్యాక్టరీలో పనిచేయు పురుషులకు, తమ యింటిపని జేసినవారికి ఒకొక్కరికి ఒకికట్టుపంచ, ఒక పైపంచ వంతున పెంచిపెట్టిరి. ఫ్యాక్టరీ గుమాస్తాలకు వొక్కొక్కరికి 25 రూ. వంతున వారువారుకోరిన వస్తువుల నిప్పించిరి. మొత్తంమీద కార్మిక స్త్రీ పురుషులకు మాత్రమే షుమారు 2001 వేల రూ. విలువగల గుడ్డలు పట్టినవి.

వుదయం మొ|| సా|| వరకు ఎడతెరపిలేకుండా నుమారు 4000 మందికి అన్నము పెట్టిరి. రెడ్డిగారు ఔదార్యముతో 3000 రూ. బీదలకై ఖర్చుపెట్టినందులకు గ్రామవాసులు కొనియాడుచున్నారు.

ఇదిగదా ఔదార్యము

## కనిగిరి డిస్ట్రిక్టు మునసబుకోర్టులో

O. P. 91 of 1941

ఘాంపల్లి నాగమ్మ    పిటీషనరు

Nil    రెస్పాండెంట్లు

యీ నెంబరుగల పిటీషనరు అవిభక్త మరిది ఘాంపల్లి బకిరెడ్డికి దుద్దుగుంట యెరయ్యగారి యిచ్చియుచ్చిన ప్రాంసరినోటు మొత్తము నుసదరు ఘాంపల్లి బకిరెడ్డి చనిపోయినందున పిటీషనరు రాబట్టుకొనుటకు సర్టిఫికేటు వారసు పిటీషన్ దాఖలు చేసినందుకు నోటీసుకుగాను 24-1-42 నకు వాయిదా వేసినారు. సదరు వాయిదా రోజున ఎవ్వరికైనను ఆక్షేపణలున్నయెడల 10 గంటలకు కోర్టుకు హాజరై తెల్పుకోనవలెను. లేనియెడల వారసు సర్టిఫికేటు పొందబడును.

17-1-42 } చీమకుర్తి వెంకటసుబ్బయ్యగుప్త
కనిగిరి } బి. ఏ. బి. ఎల్. అడ్వొకేట్.

## కనిగిరితాలూకా మొగళ్లూరు పంచాయతి కోర్టులో

C S No. 45/41.

వాలిచర్ల లింగమ్మ ... వాది

సానికొమ్ము కాశిరెడ్డి ... ప్రతివాది

యీ నెంబరున వాది ప్రతివాదిపైన ప్రాంసరినోటు బాకీ 50-0-0 లకు యీకోర్టులో దావా చేసియున్నది. ప్రతివాదికి సమనులు జారి అగుటలేదు. తిరుగా తే14-2-42దివాయిదా నిర్ణయింపబడియున్నది గనుక ప్రతివాదికి ఆక్షేపణలున్నయెడల వాయిదారోజు వుదయం 11 గంటలకు కోర్టుకు హాజరై తెలుపుకోనవలెనని. లేనంతట ప్రతివాది పరోక్షమందు విమర్శించి తీర్మానించబడును.

మొగళ్ళూరు. } ఆర్. ఆదినారాయణయ్య,
16-1-42. } ప్రెసిడెంటు.

## రు 20,000 కావాలె.

### అల్లూరులో స్త్రీలకు వైద్యశాల, హైస్కూలు.

కోవూరుతాలూకా అల్లూరు గ్రామంలో పెక హైస్కూలున్నూ, ఒక స్త్రీ వైద్యశాలన్నూ, నెలకొల్పుటకుగా ప్రయత్నములు జరుగుచున్నవి. ఇందుకు కావలసిన ద్రవ్యము రు 20,000 అని, దానిని చందాలరూపమున వసూలు చెయ్యవలెనని మహాసభలో తీర్మానించుకున్నారు.


డాక్టర్ సి. ఎ. కె. చార్యు
పల్సు స్పెషలిష్టు
బృందావనం,
నెల్లూరు.



ఆంధ్రదేశమందు నాడిని పరీక్షించి, హార్యా హార్యములు నిర్ణయించుటయందు అగ్రగణ్యులు; దీర్ఘ వ్యాధి చికిత్సయందు నిపుణులు.
కన్సల్ టేషన్ ఫీజు రు. 1-0-0
టవున్లో ఇంటికి వచ్చుటకు 2-0-0
గురువారం సాయంత్రంనుంచి, ఆదివారం సాయంత్రం వరకు నెల్లూరులో నుందురు.



పక్షవాతమునకు-
ఎంతకాలంనుంచి ఉన్నా సరే:
ఎంత తీవ్రంగా ఉండినా సరే:
కాళ్లుచేతులు క్షీణించిపోయినా సరే:
ఈమందు వాడిన అమోఘంగా పనిచేయును. పక్షవాత రోగులు వెంటనే యీమందును ఉపయోగించి ఈవ్యాధినుండి విముక్తులుగండి.
వారం మందు 5-0-0
డాక్టరు బొమ్మా కేశవులు,
(పక్షవాత స్పెషలిష్టు) సంతపేట - నెల్లూరు.



7 రూపాయలకు
కథలు - కావ్యములు - కవిత్వం
● నవలలు - నాటకములు ●
అన్నిగ్రంథములు ఆధునికములే!
నవ్యాహ్వాన్ ● లాక్ బ్యాగ్ 216 ● మద్రాసు
పుస్తకములు 24


# భక్తప్రహ్లాద

*

(కథాసంగ్రహము)

*

హిరణ్యకశిపుడు మృత్యువులేకుండ వరములబడయ బ్రహ్మనుగురించి తపమాచరించుచుండెను. అతనిభార్య లీలావతి గర్భవతియై యుండెను. ఆమెవల్ల రుట్టబోవు పుత్రుడెవడో తన శత్రుడగు మాడునో యనుభీతిచే దేవేంద్రుడు ఆమె గర్భస్థశిశువును ఛేదించు తలంపుతో లీలావతీదేవిని చెరబట్టి తనలోకమునకుగొనిపోవుచుండెను. దారిలో నారదుడడ్డుపడి, లీలావతీ గర్భస్థుడైన శిశువు శ్రీ వైష్ణవతేజః పుంజమగుట తెలిపి, దేవేంద్రుని మాత్సర్యమును పరిహసించుచు, దేవేంద్రునుండి లీలావతిని విడిపించుకొని తన ఆశ్రమమునకు గొనిపోయెను.

బ్రహ్మవరప్రసాదియైన హిరణ్యకశిపుడు తన భవనము చేరి లీలావతివిషయము తెలిసికొని ఇంద్రలోకముపై దాడిజరిపెను. ఇంద్రుని పదభ్రష్టుని గావించి స్వర్గరాజ్యమును తన మంత్రుల పరమొనర్చి లీలావతిని దీసికొని తనరాజ్యముచేరెను.

తనసోదరుని చంపిన శ్రీహరిని వధించు తలంపుతో హిరణ్యకశిపుడు వైకుంఠముపై దండెత్తెను. వైకుంఠవాసుడు పలాయనుడయ్యెను. విష్ణుభక్తుల హింసించుచు వైకుంఠమునహితము దానవుల పరమొనర్చెను.

లీలావతి గర్భమునుండి ప్రహ్లాదుడు జనించి కోటిసూర్యప్రభా సమానుడై దినదినాభివృద్ధి నొందుచుండెను. ఎంత బెదిరినను వారి కాన్పించక, పలుకు విరిగి, హిరణ్యకశిపుడు, హరిభక్తుల హింసించియు, భజనల భంగపరచియు, దేవాలయముల పడగొట్టియు, భువనములకు సంక్షోభము కలిగించుచుండెను.

హిరణ్యకశిపునకు హరిపై ద్వేషము ప్రబలినకొలది, ప్రహ్లాదునకు హరిపై భక్తి ప్రబలుచుండెను. తనపుత్రుని బుద్ధి మరల్చుట యెటులాయునహిరణ్యకశిపునకు ఆరాటము మెండయ్యెను. తలిదండ్రులిద్దరును వారిచేతనైనంతవరకు హరిభక్తి మానుమని తమకొమరునికి యుపదేశించిరి. చిన్నవాడైనను ప్రహ్లాదుడు తనపట్టు విడువక పోయెను.

హిరణ్యకశిపుడు ప్రహ్లాదుని విద్యాభ్యాసమునకు చండామార్కులవెంట పంపెను. కుశాగ్రబుద్ధియగు ప్రహ్లాదుడు గురుకులమున విద్యనభ్యసించుచుండెను.

ఆరుమాసములుగా పుత్రుని యెడబాటును సహింపలేకపోవుచుండిన లీలావతి పతినిజేరి తనపుత్రుని రప్పింప వేడుకొనెను. హిరణ్యకశిపుడు ప్రహ్లాదునిరప్పించెను. విద్యావివేకములు పరీక్షింప ప్రారంభించెను. ప్రహ్లాదుడు శ్రీహరి నామస్మరణమే మోక్షదాయకమని స్పష్టీకరించెను. హిరణ్యకశిపునకు పుత్రునిపై కోపము హెచ్చెను. గురువుల వేడికోలు వలన ప్రహ్లాదుని మరల గురువువెంబడి గురుకులమునకు బంపెను.

చండామార్కు లిరువురు సామ దాన భేద దండోపాయములచే ప్రహ్లాదుని మతమును మాన్పవలెనని ప్రయత్నించిరి. ప్రహ్లాదుడు తాను హరిభక్తి మానుటకు మారు, తన సహపాఠకులకెల్లరకు హరిభక్తి బోధించెను. బాలకులెల్లరు ప్రహ్లాదునకు మిత్రులును, హరిభక్తులు అగుట చండామార్కులకు కంటకమైపోయెను. ప్రహ్లాదుని మతిమేమియును మారలేదు. హిరణ్యకశిపుడు పుత్రప్రేమను త్యజించి, ప్రహ్లాదుని కొండమీదనుండి త్రోసి చంపునట్లు తన యనుచరులకు ఆజ్ఞ యొసంగెను.

క్రూర రాక్షసులా బాలకుని గొనిపోయి, పర్వతశిఖరములనుండి క్రిందికి త్రోసిరి. కాని—భక్తవత్సలుడా వైకుంఠవాసుడు సంరక్షింప ప్రహ్లాదునకే సంకటము లెట్లంటగలవు?

తన సేవకులు కరుణించి ప్రహ్లాదుని విడిచియుందురని తలంచి, మంత్రిసత్తముని కాపుగానుంచి, ప్రహ్లాదుని ఒకగదియందు బంధించి ఆగదినిండ పాముల బడవేయించెను. కాని యీశ్వరభూషణము లైన ఆసర్పములు జగదీశ్వరుడైన శ్రీహరిభక్తుని ప్రహ్లాదుని ఎట్లు కరవగలవు?

పిమ్మట మండుచున్న మహాగ్నిగుండమున ప్రహ్లాదుని పడవైచునట్లు హిరణ్యకశిపుడు ఆజ్ఞయిడెను. కాని—విష్ణుభక్తుడైన అగ్నిదేవుడు ప్రహ్లాదుని యేల ఆహుతిగొనును?

అంతట తనపినతల్లి మారణహోమ ప్రవర్తకుల రావించి, క్షుద్రదేవతయైన మారిని సృష్టింపించి ప్రహ్లాదునయికి పంపకము గావించెను. అది హరిభక్తుడైన ప్రహ్లాదుని వదలి మాంత్రికుల వెంటబడెను. మాంత్రికులు హిరణ్యకశిపుని శరణువేడిరి. లాభము లేకపోయెను. అంతా మాంత్రికులు ప్రహ్లాదుని కాళ్లపైబడిరి. ప్రహ్లాదుడు ఆ క్షుద్రదేవతను మందలించి పంపివేసెను.

ప్రహ్లాదుడు రక్షింపబడుట హిరణ్యకశిపునకు ప్రాణసంకటమైపోయెను. ఈ పరిశోధనలింక మానుమని లీలావతీదేవి తనపతిని వేడుకొనెను. హిరణ్యకశిపుడు మహాగరళమును రప్పించి, ప్రహ్లాదునిచే త్రాగింపించెను. ప్రహ్లాదు డావిషమును పాలుద్రావినట్లు త్రాగెను. హిరణ్యకశిపుని కారాటము మెండయ్యెను. అర్ధరాత్రిమున నిదురించుచున్న ప్రహ్లాదుని చంప హిరణ్యుడు సాహసించెను. కాని—విఫలుడయ్యెను. పరమ భక్తాగ్రేసరుడగు ప్రహ్లాదుని మహాత్మ్యమును చూచి ఆనందింపుడు. ఆనందించి తరింపుడు.

—

## కనిగిరితాలూకా మొగళ్లూరు పంచాయతి కోర్టులో

C. S No. 76/40.

కోటేటి అల్లూరయ్య ... వాది

ఏ. వెంకటసుబ్బయ్య } ... ప్రతివాది
P. C. No. 631 }

యీ నెంబరున వాది ప్రతివాదిపైన లావాదేవీ తాలూకా బాకీ రు 35-13-0 లకు యీకోర్టులో దావా చేసియున్నారు.

ప్రతివాదికి సమనులుజారిఅగుటలేదు. తిరుగా తే 7-2-42 ది వాయిదా నిర్ణయింపబడియున్నది. గనుక ప్రతివాదికిఆక్షేపణలున్నయెడల వాయిదారోజు వుదయం 11 గంటలకు కోర్టుకు హాజరై తెలుపుకోనవలెనని. లేనంతట ప్రతివాది పరోక్షమందు విమర్శించి తీర్మానించబడును.

మొగళ్ళూరు. } ఆర్. ఆదినారాయణయ్య,
16-1-42. } ప్రెసిడెంటు.

MUSINGS

# జాతీయగౌరవం తాకట్టు

—— * ——

— చుండి జగన్నాథం —

★

ఒక పెద్దమనిషి చీట్లపేక ఆడుతూవుంటే— "అయ్యా, మీతల్లి చనిపోయిందట, ఇంటికిరండి" అని నౌకరువచ్చి పిలిస్తే — "యీ ఆట్లో వచ్చేగెడ్ఢవం వస్తేనా? రానీలే, అప్పుడు లేచివస్తాను"— అని ఆ పెద్దమనిషి సమాధానమిచ్చాడట.

*

జూదరికి పరువు-ప్రతిష్ఠ, సఖులు-సేవకులు యిత్యాది విచారణ, వివక్షణ ఏమీవుండదు.

సర్వస్వం జూదంలో ఒడ్డేస్తాడు.

ధర్మరాజంతటివాడు కట్టుకున్న పెండ్లాన్ని ఒడ్డలేదా?

★

జూదం అటువంటి పిచ్చిని కలుగజేస్తుంది.

రాజకీయజూదం కూడా అంతే.

పాచిక యెట్లా పారుతుందిరా, యిప్పుడు?— అనేదే రాజకీయజూదరి ఆలోచన.

దేశానికి కీడుతలంచి రాజకీయవేత్త అట్లా చేస్తాడని అనలేము.

ధర్మరాజుకు ద్రౌపదిమీద ప్రేమలేదా?

జూదరి పని అటువంటిది.

*

పరదేశీయం ప్రాకులాడే, అధికారం కాంక్షించే రాజకీయ జూదరికి జాతీయగౌరవం ఒక లెక్కలోనిది కాదు.

కార్యసాఫల్యంగదా కావలసినది? మనపట్టు విడిచే తప్పేమి? అంతలోనే గౌరవహీనం కలిగినదా?—

★

వార్ధాలో జూదరి గెల్చాడు. గాంధీజీ తల ఒగ్గినాడు. తీర్మానానికి సందర్భించని వాగ్యుద్ధం చేశాడు మహామహాశయుడు.

కడకు దేశంగతి ఏమయింది? మళ్లీ బొంబాయికి పొమ్మన్నారు. బ్రిటిషుప్రభుత్వాన్ని స్వాతంత్ర్య భిక్షకు అర్థించమన్నారు.

యే షరతుమీద?

జాతీయ గౌరవాన్ని తాకట్టు పెట్టి!

★

కాంగ్రెస్ పోషలిష్టుపార్టీ మొత్తుకుంటున్నది: స్వతంత్ర భారతదేశం పాలసీని నీవెట్లు యిప్పుడు నిర్ణయించగలవు?—అని.

వినేదెవరు ఆమాట?

నీ స్వాతంత్ర్యాన్ని ముందుగానే యుద్ధ ప్రయత్నానికి తాకట్టుపెట్టేస్తివే? యిక నీవు కోరే స్వాతంత్ర్యం విలువ ఏది?

ఇండియాకు స్వరాజ్యం వచ్చినతర్వాత, ఇష్టమైతే తప్పక యుద్ధానికి ఇండియా సాయపడుతుంది. లేకపోతే లేదు.

ఆ స్వాతంత్ర్యం లేకుండా చేసేసి, నీవుకోరే స్వాతంత్ర్య భిక్షానికి అర్థమేమిటిది?

*

బానిస బుద్ధి!

ఒకలాగాన అది మనలను వదిలిపోతుందా?

వెంకటికి, రాజసులను విముక్తి చేస్తారని తెలిసిన తర్వాత, స్వాతంత్ర్యం మేం భరించగలమా— అని వారు [illegible] న్నారట.

ఖైదీసు [illegible] ల్లో బంధించివేసి, తర్వాత విడిచిపెస్తే, వెలుగునుకూడా సహించలేరు.

★

అంతకంటే ఒకమెట్టుపైనే వున్నారు మన నాయకులు.

స్వాతంత్ర్యం, వెలుతురు-వీటికి భయపడరు. అవి కావాలనే పెనుగులాడుతారు. తీవితాలే వాటికి ధారపోశారు.

కాని వెలుతురులోకి పోతూపోతూ, స్రోవంతా ఇంతలోగానే గాఢాంధకారమయం చేయబోతున్నారు.

---

## డిటిన్యూ దినము.

కడపతాలూకా చింతగొమ్మదిన్నె, బలిజపల్లి, అలంఖానిపల్లె గ్రామములలో 10-1-42 ది వరదిరెడ్డి వగదారెడ్డి, ఆకుతోట ఆంకయ్యగార్ల యాజమాన్యమున జరిగిన సభలలో రాజకీయ ఖైదీలను, డిటిన్యూలను వదిలివేయవలెనని తీర్మానించిరి.

ఉమ్మారెడ్డిపల్లెలో వ్రరెడ్డి సంగిరెడ్డి యాజమాన్యమునను, పినికలపాటిలో వి. నాగిరెడ్డిఅధ్యక్షతను, నున్నపురాళ్ళపల్లెలో టి. సుబ్బరావు అధ్యక్షతను, ముద్దనూరులో ఎ. యస్. రాయలుక్రిందను, చిన్నదండ్లూరులో పై . వెంకటనారాయణరెడ్డిగారి యాజమాన్యమునను, పెద్దపసుపులలో తాలూకా రైతుసంఘయాజమాన్యమునను, చెన్నారెడ్డిపల్లెలో యస్. శేషయ్య అధ్వర్యమునను డిటన్యూదిన నిరసనసభలు జరిగినవి.

నందికొట్కూరుతాలూకా వడ్డమాను గ్రామంలో శ్రీ యస్. నారసింహారెడ్డిగారి యాజమాన్యమునను, బొల్లవరములో శ్రీ లక్ష్మీనరసారెడ్డిగారి అధిపత్యమునను డిటన్యూదినము జరుపబడెను.

నాగులాటిగ్రామంలో చిన్న బాగిరెడ్డిగారి అధ్యక్షతను, చెరుకుచెర్లలో శ్రీ శేషురెడ్డిగారి యాజమాన్యమునను, డిటిన్యూడే 10 దిన జరుపబడెను.

కంభంతాలూకా లింగాపురంలో డిటిన్యూదినము జయప్రదంగా జరిగింది.

చేగిరెడ్డి బాలిరెడ్డిగారి అధ్వర్యమున మార్కాపురంతాలూకా వినిగలదిన్నెలో డిటిన్యూ డే జరిపారు.

కనుపూరు, పున్నేపల్లి, ఒడ్డిపల్లె, మాళాపు, కల్లూరు గ్రామాలలో సభలు, భజనలు జరుపుతూ డిటిన్యూదినం జరిగింపబడినది.

నాయుడుపేటలో శెట్టిపల్లి కోటయ్యగారి అధ్వర్యమున డిటిన్యూడే జరిగింది.

---

## సివిల్ లిబర్టీస్ యూనియన్.

4-1-42 ది సాయంత్రం పై సంఘ యాజమాన్యమున పురమందిరమున జరిగిన సభకు జిల్లాజడ్జిగారగు డబ్లు. డబ్లు. జార్జిసన్ గారు అధ్యక్షత వహించిరి. అధ్యక్షులవారు "యుద్ధము: భారతీయుల విధి" అను విషయముగూర్చి ఉపన్యసించిరి. [illegible] యుద్ధసహాయార్థమై [illegible] భారతీసమాజమువారు "[illegible]" నాటకమును ప్రదర్శించిరి. సుమారు [illegible].0 వసూలైనట్లు తెలియుచున్నది నాటక [illegible] మరొకమాటు.

*

శ్రీమాన్ కె. యస్. రామానుజాచార్యులుగారు (పించను డిప్టీతహశీల్ దారువారు) రంగనాయకులపేటలో 9-1-42 రాత్రి చనిపోయిరి.

# నెల్లూరు మునిసిపాలిటీ.

## చేర్మన్ స్థానమునలంకరించిన పెద్దల జాబితా.

—o—

| | | |
|---|---|---|
| 1874-75 | టి. వాన్ డి. హర్డింజిగారు | (కలెక్టరు) |
| | జె. వానాను ఆగ్నిస్‌గారు | ,, |
| 1875-77 | మెర్సుదొరగారు | ,, |
| 1877-81 | టి. గ్రోస్‌దొరగారు | ,, |
| 1881-85 | టి. పి. వార్నర్‌గారు | ,, |
| 1886-88 | టోకు జయరాంనాయుడుగారు (హుజూర్ శిరస్తాదార్) | |
| 1888 | కానుకోల రామరావుగారు (ఎన్నుకోబడ్డ చేర్మను) | |
| 1888-90 | ఈ. ఫ్యాట్‌దొరగారు (అసిస్టెంటు కలెక్టరు) | |
| 1889-91 | పి. ఆదినారాయణయ్య బి. ఎ. బి. యల్. | |
| 1891-95 | సి. సుబ్బరావుగారు | |
| 1895 | సి. టి. సల్డానాగారు | |
| ,, | పి. సీతారావునాయుడుగారు (డిప్టికలెక్టరు) | |
| ,, | యన్. సూర్యనారాయణరావుగారు | |
| ,, | సి. టి. సల్డానాగారు | |
| 1896 | రివిన్యూడివిజనల్ ఆఫీసరుగారు | |
| 1896-97 | పి. సీతారామయ్యపంతులుగారు (ప్రొ॥ డిప్టికలెక్టరు) | |
| 1898-1903 | యన్. వి. రంగాచార్లుగారు | |
| 1904 | ఆర్. డి. ఓ. (డిప్టికలెక్టరు) | |
| 1904-07 | సి. శేషాద్రిరావుగారు | |
| 1907-08 | టి. వి. వెంకట్రామయ్యర్ బి. ఎ. బి. యల్. | |
| 1908 | వి. పార్థసారధిశెట్టిగారు (ఆర్. డి. ఓ.) | |
| 1908-10 | సి. శేషాద్రిరావుగారు | |
| 1910 | వి. పార్థసారధిశెట్టిగారు (ఆర్. డి. ఓ.) | |
| 1910-13 | యం. చంగయ్యపంతులు బి. ఎ. బి. యల్. | |
| 1913 | వి. యన్. నరసింగరావుగారు (ఆర్. డి. ఓ.) | |
| 1913-14 | వి. నరసింగరావుపంతులు బి. ఎ. | |
| 1914-15 | టి. యన్ రామచంద్రరావు | |
| 1915-17 | ఎ. సంతానరామఅయ్యంగార్ బి. ఎ. యల్. టి. | |
| 1917-18 | యస్. కృష్ణస్వామిశెట్టి వైస్‌చేర్మను (ఇన్‌ఛార్జి) | |
| 1918-20 | డా. యస్. కృష్ణరావుపంతులుగారు | |
| 1919-20 | యూసఫ్అలీసాహెబ్ వైస్‌చేర్మన్ (ఇన్‌ఛార్జి) | |
| 1920-22 | యం. నరశింహాచార్యులు బి. డా. బి. యల్. | |
| 1922-27 | జనాబ్ యూసఫ్అలీసాహెబ్‌గారు | |
| 1926-27 | విస్సా రాజగోపాలరావు (వైస్‌చేర్మన్ ఇన్‌ఛార్జి) | |
| 1927-31 | తిక్కవరపు రామిరెడ్డిగారు | |
| 1931 | రావుసాహెబ్ ఎ. గోవిందరెడ్డి (వైస్‌చేర్మన్ ఇన్‌ఛార్జి) | |
| 1931-32 | రా॥ సా॥ అన్నకేవుల గోవిందరెడ్డిగారు | |
| 1932 | గ్రబ్ గారును, డేవిడ్‌సాదార్ గారును (ఆర్. డి. ఓ.) | |
| 1932-33 | ఖా॥ బ॥ యూసఫ్అలీసాహెబ్ బహదూర్ | |
| 1934 | మిచల్‌దొర (ఆర్. డి. ఓ.) | |
| 1934-36 | ఖా॥ బ॥ యూసఫ్అలీసాహెబ్ బహదూర్ | |
| 1936-37 | రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు | |
| 1937 | యం. విశ్వనాధరావుగారు (వైస్‌చేర్మన్-ఇన్‌ఛార్జి) | |
| 1937-... | ఎ. సి. సుబ్బారెడ్డిగారు | |


# ఉబ్బసానికి

ఋషి ప్రసాదము

యీ గోపాయిచిట్కా అనేక సంవత్సరాల మహర్షి సేవా శుశ్రూషా ఫలితంగా ప్రసాదింపబడిన వనమూలిక. యీ దివ్యౌషధము సేవించిన దీర్ఘకాలపు ఉబ్బసము, దగ్గు, శాశ్వతముగా నివారించును. మందు సేవించిన పూటనుంచి జబ్బు తిరిగి రాక పోయినిస్తుంది.

15 రోజుల మందుక్రయం 2—0—0.

ఆత్మానందాశ్రమం,
బుచ్చిరెడ్డిపాలెం, (వయా) నెల్లూరు.

# కాంగ్రెస్

## వార్ధా సమావేశము

### బార్డోలీ తీర్మానము నెగ్గుట.

వార్ధాసభలో ఆజాదుగారు బార్డోలీ తీర్మాన అంతరార్థాన్ని విపులీకరించారు. మహాత్ముడు బార్డోలీతీర్మానమునకు అంగీకారమును సూచించాడు. పండిత జవహరిలాల్ తీర్మానాన్ని ఉపపాదించాడు. రాజాజీ బలపరచాడు. తీర్మానం ప్యాసయింది.

## అ॥ భా॥ కాం॥ కమిటీ

1942 జనవరి 15 తేది మధ్యాహ్నం 2 గంటలకు వార్ధాలో కాం॥ కమిటీ సభ ప్రారంభమైంది. ఈకమిటీ సభ్యుల మొత్తం 384 వారిలో 40 మంది ఇంకను జైలులోనున్నారు. ఈసమావేశానికి 219 మంది హాజరైనారు. గాంధీగారు ప్రధానపాత్ర వహించారు. సమావేశప్రారంభమునందే బార్డోలీ తీర్మానం తీవ్రప్రతిఘటనలేకుండా నెగ్గునని అందరూ అభిప్రాయపడ్డారు. ఆచార్య నరేంద్రదేవుగారు ఒక సవరణను కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ పక్షమున ప్రతిపాదిస్తూ, ఇండియా యే షరత్తు మీదగానీ సహాయం చేయరాదన్నాడు. ప్రథమమందు ఆజాద్ గారు రవీంద్రనాథటాగూర్ గారి మరణసంతాపతీర్మానాన్ని అధ్యక్షపీఠాన్నుంచీ ప్రతిపాదించారు.

బార్డోలీతీర్మానప్రతిపాదనకు ముందు ఆజాద్ గారు తొలిపలుకులుగా, గాంధీగారికిని కాంగ్రెసుకునుగల భేదాభిప్రాయ మతిస్వల్పమనియును, గాంధీగారు కాంగ్రెసులో నొకభాగమనియును తెలిపిరి.

తర్వాత మహాత్ముడు ప్రసంగిస్తూ, బార్డోలీ తీర్మానం కాంగ్రెసుహృదయమును ప్రతిబింబిస్తున్నదనీ, తాను బార్డోలీలో పొరబడెననీ, ఇప్పుడు సరిదిద్దుకొనెననీ, తాను నిరంతరము కాంగ్రెసుసేవకుడెననీ, బార్డోలీ తీర్మానాన్ని బలపరచుమనీ హెచ్చరించెను.

పండిత నెహ్రూగారు బార్డోలీ తీర్మానాన్ని ఉపపాదించిరి. శ్రీమాన్ రాజగోపాలాచారిగారు బలపరచిరి. నెహ్రూగారు ప్రసంగిస్తూ అభిప్రాయ భేదములు కలుగుట శుభసూచకమనియు, ఎంతచర్చజరిగిన అంతమంచిదనియు నుడివిరి. తిరిగి 16 తేది ఉదయం సభప్రారంభమైంది. శ్రీనివాసయ్యంగార్ మరణమునకు సంతాపము తెలిపిన తదనంతరము బార్డోలీ తీర్మానం చర్చకు వచ్చింది.

మౌలానా నూరుద్దీన్ బిహారీగారును, లక్ష్మీనారాయణ, (ఒరిస్సా) మౌల్వీ అబ్దుల్ గనీ (పంజాబు) గారును, సవరణలుపపాదించిరి. మహమద్ ఆలీఖాన్ (పంజాబు) కమ్యూనిస్టులతరపున సవరణ తెచ్చిరి. స్వామి కృష్ణానందగారొక సవరణను తెచ్చిరి ప్రకాశంపంతులుగారు బార్డోలీ తీర్మానాన్ని ఎదిరించిరి. తదనంతరం రాజాజీగారు తీర్మానాన్ని బలపరుస్తు దీర్ఘోపన్యాసము గావించిరి. సంతానంగారును, రాజేంద్రప్రసాదుగారును బలపరుస్తు మాట్లాడిరి.

జవహరిలాల్ గారు సభకు ప్రత్యుత్తరముల నొసగినతర్వాత, అన్నిసవరణలు వీగిపోయినవి. ముఖ్యతీర్మానము ఎక్కువ సంఖ్యతో నెగ్గింది. 11 మంది తీర్మానములో పాల్గొనిరి.

## ఎ. ఐ. సి. సి. ఓటింగు

ప్రకాశంపంతులుప్రకారం:- మొత్తం 219. ప్రతికూలురు 15. అనుకూలురు 92. గైరుహాజరు 112.

కిరణ్ శంకరరాయ్ ప్రకారం:- మొత్తం 219. ప్రతికూలురు 15. అనుకూలురు 125. తటస్థులు 79.

కలకత్తాలో ప్రచురణ. ప్రతికూలురు 15. అనుకూలురు 25.

### ఐచ్ఛిక దళములు.

డిసంబరు 30 దిన వర్కింగుకమిటీవారు కాంగ్రెసువారికొసగిన సలహాలను ఎ. ఐ. సి. సి. వారు అంగీకరించిరి.

### వర్కింగుకమిటీ.

కాంగ్రెసు వర్కింగుకమిటీ 13 ది మధ్యాహ్నం వార్ధాలో సమావేశమైంది. బార్డోలీ తీర్మానాన్ని గురించి దేశములో కలిగిన సంచలనమును గురించి చర్చించిరి. మహాత్ముడు ఆచటనే ఉండెను. యీతీర్మానాన్ని గురించి హైకమాండువారలాటి భేదమును కనుపరచరాదని తీర్మానించుకొనిరి. స్వాతంత్ర్యప్రమాణ తీర్మానమును కొద్ది సవరణతో ఆమోదించిరి. కాంగ్రెసు పునర్నిర్మాణమును, స్థానికసంఘములలో నుండుటను చర్చించిరి. విమానదాడుల సంరక్షణనుగురించి హరిజన్ లో వ్రాయుటకు గాంధీగారికి వదలబడెను. ఈ సారి కాంగ్రెసు సమావేశంకాదని తీర్మానించిరి. కాంగ్రెసుస్ఫూర్తిని నిర్మాణకార్యక్రమమునకు త్రిప్పవలెనని తీర్మానించిరి. ఐకమత్యత, అస్పృశ్యత, త్రాగుడునిషేధము, ఖాదీ, గ్రామ పరిశ్రమలు, గ్రామ ఆరోగ్యము, పయోజనవిద్య, స్త్రీల అభ్యున్నతి, రాష్ట్రభాష, దేశీయ భాషాభివృద్ధి, ఆర్థికసమస్యలు గురించి ప్రచారము చేయవలసినట్లు తీర్మానించిరి.

విమానదాడులవిషయంలో ఏర్పాట్లు చేయుట బాబూరాజేంద్ర ప్రసాదుగారికి వదలివేసిరి.

---

## నెల్లూరుకు యుద్ధయంత్రముల ప్రదర్శన రైలుబండి.

ఈ స్పెషలు 30-1-42 న నెల్లూరులో దినము. 31-1-42 ఉదయం 6 ఘంటలకు వింగరాయుకొండకు చేరి అక్కడంతా అచటనుండును. యుద్ధసామానులు, విమానములు, టాంకులు, యుద్ధ ఆయుధములు, మందుగుండు, నైట్ లెక్ పెట్టు, టెలిఫోనులో వార్తలుగ్రహించడం, బాంబులు పంపేలో చూడవచ్చును.

నవీన యుద్ధవిధానం చూపించబడును. వింగరాయుకొండవద్ద మైదానంలో యుద్ధం చెయ్యడం చూపబడును. ఆనేకరకములైన యుద్ధసామానులను ఎట్లా వినియోగించేది చూపించబడును. రాత్రి యుద్ధఫిలిములు సినిమాలో చూపబడును. అందరును వచ్చి చూడవచ్చును. ఉచితము. ఈ అవకాశంపోతే యీ నవీనయంత్రాలను మనము మనజీవితంలో చూడలేము.

నెల్లూరులో రైల్వేస్టేషన్ వద్ద మైదానం లేనందున ఆయుధములుఉపయోగించడం చూపబడదు.

బి. డబ్లు. డే,

జిల్లా యుద్ధసంఘాధ్యక్షుడు.

---

### కొండజాతుల సభ.

యీ నెల 5, 6 తేదులలో మాడుగల గ్రామమునందు 15 గ్రామముల కొండజాతులవారి మహాసభ జరిగింది. 150 మంది ప్రతినిధులు వచ్చిరి. కొండజాతులవారి ఇబ్బందులు గవర్నమెంటువారు తొలగించవలసినట్లును, వారికి నూలు వడుకుటకును నేతకును తగిన సదుపాయములు కల్గించవలసినట్లును తీర్మానించబడెను. నూలు వడుకు పరీక్ష జరిపి బహుమతులివ్వబడెను.

★

5-1-42 దిన ముప్పవరం పంచాయితీకోర్టు ఎన్నికలు జరిగినవి. శ్రీ పిడూరు దివ అయ్యనారప్పగారు అధ్యక్షులుగను, కొలిచాదరిగారు ఉపాధ్యక్షులుగను ఎన్నుకొనబడిరి.




## డాక్టర్ శ్రీపాదకృష్ణమూర్తి శాస్త్రి బెజవాడ (లేక) రాజమండ్రి

వారి యిూక్రింది మందులు యీక్రింది వ్యాధులకు అమోఘముగ పనిచేయును.

**ఆరోగ్యసుధ**

సమస్త సెగ సవాయివ్యాధులకు 60 మా. 4-0-0

**స్త్రీసుధ**

స్త్రీల సమస్త గర్భాశయవ్యాధులకు ,, 8-0-0

**ఆనందసుధ**

బలహీనత, సమస్తవ్యాధులకు 8 ఔ॥ 2-8-0

**ప్రదరామృతము**

స్త్రీల శ్వేతరక్తప్రదరములకు 60 మా॥ 4-0-0

**ప్రమేహ సుధ**

సమస్త శుక్రనష్టములకు 60 మా॥ 4-0-0

**రత్నసుధ**

చర్మవ్యాధులకు, రక్తవ్యాధులకు 60 మా॥ 4-0-0

**దివ్యసుధ**

గర్భిణీస్త్రీల సమస్తవ్యాధులకు 60 మా॥ 4-0-0

**సర్వసుధ**

ముష్టిమైథునము, నరములబలహీనతకు ,, 10-0-0

ఇంకను శాస్త్రీయమగు సమస్తాయుర్వేదౌషధములను, అత్యుపయోగకరములగు వైద్యగ్రంథములను కోరకగలవు. కేట్లాగు ఉచితం.

---

### కుష్ఠు బొల్లి : వగైరా

కుష్ఠు, బొల్లి దేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స: కేటలాగు ఉచితం. బి. రెడ్డి అండ్ కో., (రిజిష్టర్డు) ప్రొప్రయిటరు: జి. వి. రెడ్డి, గోపాలపురం తూ॥ గో॥జిల్లా.

---

### మేలురకం వక్కలతో

శ్రీ యమున సుగంధ వక్కపొడి

సుగంధ వక్కపొడి

అన్నిచోట్ల ఏజెంట్లు కావాలెను.

ప్రభాత్ ఇండస్ట్రియల్సు,

ట్రంకురోడ్డు - నెల్లూరు.

---

కోనేటప్పుడు ట్రేడు మార్కు గమనింపుడు

## జామాఆయిల్

వివిధరకముల నొప్పులకును, బాధలకును.

అన్నిచోట్ల అమ్మబడును.

అమర్ చెంద్, శోభాచెంద్ P.T. మదరాసు.

---

## పరిణామశూలనాకుపోయింది

నేను షుమారు ఆరు ఏండ్లుగా పరిణామశూలలతో బాధపడుచుంటిని. అన్నమే గాక, పాలు ఫలరసములునహో జీర్ణముగాక వమనము అగుచుండెను. అది రానురాను ముదిరి దుస్సహమైనది. వివిధ వైద్యవిధానముల అవలంబనము వివిధ ఔషధసేవనయు నిష్ఫలమైనవి. డాక్టర్ పి. వి. యస్. రావుగారి చికిత్సతో 10 దినములలో నిమ్మళించి, షుమారు 40 దినములలో పూర్తిగా నివర్తించినది. ఇప్పుడుసమస్త పదార్థములభుజించి జీర్ణించుకొనుచూ, పూర్ణారోగ్యముతోనున్నాను. వీరిమందు నాకు సంజీవిని అయినది.

ఎం. చౌడేశ్వరరావు,

శానిటరీ ఇన్ స్పెక్టరు, నెల్లూరు మున్సిపాలిటి."

పరిణామశూలేగాదు పక్షవాతం - బోదకాలు - కడుపులో బిళ్ల - ధాతునష్టం - నపుంసకత్వం - మధుమేహం - రక్తమొలలు - సెగ సవా మేహకుష్టు - ఉబ్బసం - క్షయ - శ్వేతకుష్టు (బొల్లిమచ్చలు) - మలేరియాజ్వరములు - ఋతుబద్ధము - ఋతుశూల - అమితఋతువు - కుసుమ రోగములు - హిస్టీరియా - మరి యే యితర కఠిన - దీర్ఘ వ్యాధులకైనను ప్రత్యేక చికిత్సలు - నివారణ గ్యారంటీ.

బుస్యాపతిక్ పండిత,

డాక్టర్ పి. వి. యస్. రావు,

ఎం. బి (హోమ్.) ఎఫ్. ఆర్. సి. పి & ఎస్ (బి ఎస్ డి.)

సంతపేట అంజనేయగుడివీధి, డో. 109. నెల్లూరు.

---

50 సంII లుగా ప్రఖ్యాతి చెందిన

## మదనమంజరి మాత్రలు

ధాతుక్షీణత, మలబద్ధకము, స్వప్న స్ఖలనము వీటికి ఉత్కృష్టమైన గుణమును ఇచ్చును. ఇవి రక్తమును, వీర్యమును, అధికపరచి దేహమునకు క్రొత్త ఉత్సాహంకలిగించును. వెల డబ్బీకు 1-

మదనమంజరిఫార్మసీ, మైలాపూరు మదరాసు

నెల్లూరు: ఆర్యన్ ఫార్మసీ, ట్రంకురోడ్డు.

కావలి : ఓరియంటల్ స్టోర్సు.

# 30-1-42 ★ శుక్రవారంనుండి

## నెల్లూరు శ్రీ వినాయక సినిమాహాలులో.

— శోభనాచల పిక్చర్సువారి బ్రహ్మాండమగు పౌరాణిక చిత్రము —

# ★ భక్త ప్రహ్లాద ★




— తారాగణము —

| | | |
|---|---|---|
| గగ్గయ్య | .... | హిరణ్య |
| రాజేశ్వరి | .... | లీలావతి |
| నారాయణరావు | .... | ఇంద్ర |
| కుంపట్ల | .... | చండామార్క |
| పరిపూర్ణ | .... | 1 వ ప్రహ్లాద |
| వరలక్ష్మి | .... | 2 వ ప్రహ్లాద |
| కోటీశ్వరరావు | .... | మాంత్రికుడు |
| రంగూన్ రామారావు | ... | చిన్నగురువు |

★ ★ ★

విష్ణుద్వేషియగు తనతండ్రి హిరణ్యకశ్యపునికి, హరినామస్మరణ మహాత్మ్యమును ఋజువుపరచిన పరమభక్తుడు ప్రహ్లాదుని చరిత్రము—

ప్రతి అణువునందును యిమిడియున్న లీలామానుష విగ్రహుడగు హరి భక్తుల నెట్లు కంటిరెప్పవలె గాచుచుండునో యీ చిత్రములో చూడగలరు—

భీభత్స, కరుణారస, భక్తిపూరితమగు మహత్తర చిత్రము—.

సకుటుంబముగా దర్శించి యానందింపుడు—

## 30—1—42 తేది విడుదల కేంద్రములు

| | | |
|---|---|---|
| వినాయక సినిమా | .... | నెల్లూరు |
| రాజేశ్వరిటాకీస్ | .... | సికింద్రాబాదు |
| దుర్గ కళామందిరము | .... | బెజవాడ |

## 6—2—42 తేది

| | | | |
|---|---|---|---|
| సరస్వతీటాకీస్ | .... | .... | గుంటూరు |
| సత్యనారాయణటాకీస్ | .... | .... | తెనాలి |

తదితర కేంద్రములలో విడుదల తేదీల నిరీక్షింపుడు.

ఆంధ్ర, నైజాం, దత్తమండలాలకు డిస్ట్రిబ్యూటర్సు:

## పూర్ణాపిక్చర్సు : : బెజవాడ.


Printer, Publisher, and Editor: N. V. Rama Naidu, Zamin Ryot Power Press, 168 Danduvari St, Nellore.